విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143



TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA
ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 151 | మంగళవారం 6.10. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


# మెగా రోడ్లకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వండి!



తెలంగాణలో రహదారుల మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. గుజరాత్‌లోని ఏక్తానగర్ (స్టాచ్యూ ఆఫ్ యూనిటీ) ప్రాంగణంలో జరుగుతున్న 'చింతన్ శివిర్-2026' కార్యక్రమంలో భాగంగా కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సోమవారం ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పలు కీలక రహదారి ప్రాజెక్టులు, అనుమతులు, నిధుల మంజూరుపై ఇరువురూ సుదీర్ఘంగా చర్చించారు.

- కీలక ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి
- ఎల్‌బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ మంజూరు చేయాలి
- కేంద్ర మంత్రి గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి భేటీ

2



## కాంతితో మెదడుకు కళ్లెం
# వైద్య విభాగంలో ముగ్గురికి నోబెల్

ఆప్టోజెనెటిక్స్‌లో విప్లవాత్మక పరిశోధనలకు అత్యున్నత పురస్కారం

కార్ల్ డైసెరోత్, పీటర్ హెగెమాన్, జార్జ్ నాగెల్‌కు సంయుక్తంగా అవార్డు

# కాంగ్రెస్ పార్టీకి సీనియర్ కార్యకర్తలు దూరం అవుతున్నారా?

- పూటకొక కండువా మార్చే అవకాశవాదులే కారణం
- పరిస్థితి మారకుంటే పార్టీకి ముందు ముందు పొంచి ఉన్న ప్రమాదం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్లను టార్గెట్ చేస్తూ వారి ఉనికికి పాతర
- విద్యార్థి దశ లో ఎన్ఎస్ యుఐ మొదలు నియోజక వర్గ స్థాయిలో పనిచేసిన వారికి దక్కని గౌరవం
- గత ప్రభుత్వం వేధింపులకు గురిచేసి అక్రమ కేసులు పెట్టి రౌడీషీట్లు ఓపెన్ చేసిన
- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని వీడని సీనియర్లు కార్యకర్తలు
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కానీ క్యాడర్లో నమ్మకం చచ్చింది!!
- పార్టీలో సరైన గుర్తింపు లేక సీనియర్ల అరణ్య రోదన



**అక్టోబర్ 05(తెలంగాణ వాణి స్పెషల్ కరస్పాండెంట్ టి ఎన్ రమేష్)**

గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు, కాంగ్రెస్ కార్యకర్తలను, సానుభూతిపరులను, గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు, కాంగ్రెస్ పార్టీలో చురుకైన వారిని, కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే వారిని, అప్పటి అధికార పార్టీ ఎమ్మెల్యేలను నిలదీసిన కారణంగా, కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను, టార్గెట్ చేస్తూ, అక్రమ కేసులు బనాయిస్తూ, రౌడీ షీట్లు సైతం నమోదు చేసిన సంఘటనలు అనేకం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న, పార్టీ కొరకు పనిచేసిన కార్యకర్తలు, నాయకులు మాత్రం రౌడీషీట్లు, కేసుల నుంచి విముక్తి పొందలేదు. వాటన్నిటిని తట్టుకొని కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ఎదురుచూస్తూ, రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య భూమిక పోషించిన పార్టీ శ్రేణులను, పూటకో కండువా మార్చి, ఏ నీడకు ఆ గొడుగు పట్టే వారు ధన బలంతో, కాంగ్రెస్ పార్టీలో చేరినారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కండవాలు మార్చి స్థానిక ఎమ్మెల్యేల పక్కన జేరి పెద్దపెద్ద ఫ్లెక్సీలు, బొకేలు, శాలువాలు కప్పి, ఎమ్మెల్యేలు ఎంపీలకు వారు దగ్గరయ్యారు. కానీ గత ప్రభుత్వంలో అనేక వేధింపులకు గురై ప్రాణం పోయినా పర్వాలేదు కాంగ్రెస్ జెండాను వదలమంటూ, కాంగ్రెస్ గెలుపు కొరకు, తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని హస్తగతం చేసుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులది. అంతటితో ఆగకుండా రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక మునిసిపల్ స్థానాలను కైవసం చేసుకోవడంలోనూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కీలక భూమిక పోషించారు. విద్యార్థి దశ నుండి ఎన్ఎస్ యుఐ ద్వారా పార్టీలో చేరి, నియోజకవర్గస్థాయి నాయకులుగా ఎదిగిన, నాటి సీనియర్ నేతలు. నేడు పార్టీలు మారిన స్వార్థపరుల కారణంగా, సీనియర్లు వారి ఉనికిని కోల్పోతున్నారు. ఈరోజు కాంగ్రెస్ లో చేరిన ఈ కొత్త ముఖాలు, రేపు మరో పార్టీ కండువా కప్పుకోరని గ్యారెంటీ ఏమైనా ఉన్నదా? అని సీనియర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మా బాధలు, కష్టాలు, కన్నీళ్లు, దూరం అవుతాయని ప్రతి కార్యకర్త భావించి పార్టీ కోసం పనిచేసి, రాష్ట్రంలో మరియు పార్లమెంటు ఎన్నికల్లో అలాగే మున్సిపల్ ఎన్నికల్లో, ప్రాణాలకు తెగించి కొట్లాడి తమ సత్తా చాటారు. సీనియర్ కార్యకర్తలు. కానీ పరోక్షకంగా పూటకో కండువా మార్చి ధనబలంతో, స్థానిక ఎమ్మెల్యేల, 8లో..



# ఏడాదిన్నరలో భూ లెక్క తేలాలి!

ప్రతి భూ కమతానికి ప్రత్యేక ఎల్‌పీఎం నంబర్

## ప్రతి గ్రామంలో సమగ్ర భూసర్వే పూర్తికి కార్యాచరణ

- భూ వివాదాలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం: మంత్రి పొంగులేటి
- అటవీ భూముల సమస్యతో ఇందిరమ్మ ఇళ్లు ఆగొద్దని ఆదేశం
- అవసరమైతే రాష్ట్రస్థాయి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తామని వెల్లడి

రాష్ట్రంలో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చేపట్టిన సమగ్ర భూసర్వే ప్రక్రియను వచ్చే ఏడాదిన్నరలోగా ప్రతీ రెవెన్యూ గ్రామంలో పూర్తి చేసేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నామని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. నిర్మల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, అధికారులతో రెవెన్యూ, గృహనిర్మాణ శాఖలపై ఆయన సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. .. వివరాలు 2లో



# నిత్యావసర ధరలపై నియంత్రణ ఏదీ?

ఆకాశాన్ని అంటుతున్న సన్న బియ్యం

రేవంత్ సర్కార్ నేల చూపులు

హరీష్‌రావు

# రెండు నెలలే గడువు.. లేదంటే ఆమరణ దీక్ష!

- సింగరేణి యాజమాన్యానికి కవిత అల్టిమేటం
- హెచ్‌ఎంఎస్, తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడి
- మెడికల్ బోర్డు, డిపెండెంట్ ఉద్యోగాలపై తేల్చాలని డిమాండ్
- లాభాల్లో 35 శాతం కార్మికులకు ఇవ్వాలన్న కవిత
- రోడ్డుపై బైఠాయింపు.. అధికారులతో చర్చలు



## మైనింగ్‌తో రామప్పకు ముప్పు అవాస్తవం

# చట్టవిరుద్ధంగా ఫామ్-6 మార్పులు

- సుప్రీం వ్యాఖ్యలతో సీఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు
- 'జ్ఞానేశ్‌కుమార్ చట్టవిరుద్ధంగా.. ఏకపక్షంగా మార్చారు' అంటూ విమర్శ
- 'బీజేపీకి మేలు చేసేందుకే అధికార దుర్వినియోగం' అని ఆరోపణ






# ఆ రికార్డులను సమర్పించండి

ఈసీ నిర్ణయాలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశం

## ముధోల్ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి

### మంత్రులకు మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి వినతి





**నిర్మల్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
ముధోల్ నియోజకవర్గంలోని రైతులు, నిరుపేదల సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి కోరారు. నిర్మల్‌లో ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలు, భైంసా మున్సిపాలిటీని కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు. భైంసాలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, తాగునీటి కోసం బోర్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నిగ్వ ముంపు బాధితులకు ప్లాట్లు, గుండెగాం గ్రామస్థులకు ఇంటి స్థలాల పట్టాలు, తానూరు మండల భూసమస్యలు, హల్దా గ్రామ రైతుల సీలింగ్ పట్టాల సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు.

## డీఈవో శంభు ప్రసాద్‌ను కలిసిన ట్రస్మా నాయకులు

### ప్రైవేట్ విద్యాసంస్థల సమస్యలపై వినతిపత్రం అందజేత



**కొత్తగూడెం, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన విద్యాశాఖ అధికారి (డీఈవో)గా బాధ్యతలు స్వీకరించిన శంభు ప్రసాద్‌ను తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) జిల్లా నాయకులు, ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఈవో శంభు ప్రసాద్‌కు ట్రస్మా నాయకులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రైవేట్ పాఠశాలలు, విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం సమర్పించారు. ట్రస్మా ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలపై డీఈవో శంభు ప్రసాద్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అభివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన విద్యా ప్రమాణాలు అందించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని డీఈవో పేర్కొన్నారు. "భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు అందరి సహకారం అవసరం. విద్యా రంగ అభివృద్ధికి ప్రైవేట్ విద్యాసంస్థల భాగస్వామ్యం కీలకం" అని శంభు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు బండి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి భాగం విజయకుమార్, కోశాధికారి మధుసూదన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కిషోర్, చైతన్య, వరప్రసాద్, డాక్టర్ బీఎన్ఆర్, రమేష్, మణికంఠ, చక్రధర్, కోటిరెడ్డి, రాంబాబు, సురేష్, నరసింహారావు, కవిత, పి.రమేష్, కృష్ణప్రసాద్, బోడ పుణ్య నాయక్, కే.వెంకటేశ్వరరావు, ప్రతాపరెడ్డి, శ్రీనివాసరావు, చంద్రమౌళి తదితర ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ చైర్మన్‌గా పోతన్కర్ లక్ష్మీనారాయణ

### వైస్ చైర్మన్‌గా డాక్టర్ శీను నాయక్



**నిజామాబాద్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా పోతన్కర్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్‌గా డాక్టర్ శీను నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నిర్వహించిన జిల్లా శాఖ కార్యవర్గ సమావేశానికి 15 మంది సభ్యులు హాజరయ్యారు. చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు కోశాధికారిగా కెంపుల నాగరాజు, రాష్ట్ర ప్రతినిధిగా జెస్సూ అనిల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ పోతన్కర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లాలో రెడ్‌క్రాస్ సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

### రెవెన్యూ సేవలను సులభతరం చేయాలి: మంత్రి పొంగులేటి




**మంచిర్యాల, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
భూ సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా, దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్మల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి నిర్వహించిన ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. భూ రికార్డుల నిర్వహణ, దరఖాస్తుల పరిష్కారం, రిజిస్ట్రేషన్లు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్షించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా రెవెన్యూ సేవలను సులభతరం చేయాలని, భూ వివాదాలు, హక్కుల నమోదు, రికార్డుల మార్పులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, నిలిచిపోయిన ఇళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని మంత్రి పేర్కొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ తోటల పెంపకం



**మందమర్రి, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
తవ్వకాలు పూర్తయిన భూములను పునరుద్ధరించి పర్యావరణహితంగా వినియోగించేందుకు సింగరేణి మందమర్రి ఏరియాలో తొలిసారిగా ఆయిల్‌పామ్ తోటల పెంపకానికి శ్రీకారం చుట్టింది. ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం మూసివేసిన కేకే-2 భూగర్భ గని ఆవరణలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ సింగరేణి చరిత్రలో బొగ్గు గనుల భూముల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టడం ఇదే తొలిసారి అన్నారు. నర్సరీ వెనుక సుమారు రెండు హెక్టార్లలో 285 ఆయిల్‌పామ్ మొక్కలను నాటినట్లు తెలిపారు. బొగ్గు ఉత్పత్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు సంస్థ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ, జీఎం ఎస్‌వో జి.ఎల్.ప్రసాద్, శాంతిఖని గని ఏజెంట్ ఎస్.సంతోష్, కేకే గ్రూప్స్ ఏజెంట్ ఖాదిర్, కేకేఓసీ ప్రాజెక్టు అధికారి డి.రాంబాబు, బెల్లంపల్లి రీజియన్ డీజీఎం (అటవీ) హరినారాయణ, వివిధ విభాగాల అధికారులు, అధిపతులు పాల్గొని మొక్కలు నాటారు.

## అంగన్‌వాడీల్లో ఘనంగా అంగన్ మిలన్



**వనపర్తి, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కవిత యాదవ్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల్లో 'అంగన్ మిలన్ సేవా కార్యక్రమం' నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో ఆప్యాయంగా గడిపి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్యం, పౌష్టికాహారం, సంపూర్ణ ఎదుగుదలతో పాటు ప్రాథమిక విద్యను ప్రోత్సహించడమే కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న పౌష్టికాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వర్గ సభ్యులు కేతూరి బుడ్డన్న, వనపర్తి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కుమార్, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి సరోజ, నాగర్ కర్నూల్ పార్లమెంట్ మాజీ కన్వీనర్ ప్రవీణ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం ఐక్య కూటమికి మద్దతు

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి స్టాఫ్ రిపోర్టర్):**
తెలంగాణ ఆర్టీసీ ఎన్నికల నేపథ్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సోమవారం హనుమకొండ బస్టాండ్, డిపో-2లో ఆర్టీసీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను కలసి వారి సంక్షేమం, హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత, మెరుగైన పని పరిస్థితుల కోసం కృషి చేసే నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఆర్టీసీని బలోపేతం చేయడంతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ఐక్యంగా ముందుకు సాగాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి రవళి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆర్టీసీ నాయకులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### బోరంచు శ్రీకాంత్‌రెడ్డి



**ఆదిలాబాద్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆర్టీసీ గుర్తింపు యూనియన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ టీజీఎస్ఆర్టీసీ డిపో వద్ద సోమవారం నిర్వహించిన ప్రచార సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ మద్దతు ఇస్తున్న కూటమి అభ్యర్థి మొగుళ్ల రాజిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికులకు ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తోందన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల్లో చాలా వరకు పరిష్కరించామని, మిగిలిన డిమాండ్లను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, నియోజకవర్గ ఇన్‌చార్జీలు కంది శ్రీనివాస్‌రెడ్డి, గజేందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్, బోథ్ మార్కెట్ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్లు గిమ్మ సంతోష్, రాజు యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కిజార్ పాషా, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్, ఐ. ఎన్. టి. యు. సి.జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్, అలాగే బండి దేవిదాస్ చారి, బెజ్జంకి అనిల్ కుమార్, గౌలి సంజీవ్ కుమార్, కృష్ణారెడ్డి తదితర నాయకులు, కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఎస్పీకి 53 ఫిర్యాదులు

### ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని ఆదేశం

**ఆదిలాబాద్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజల నుంచి 53 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను ఓర్పుగా విన్న ఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి చట్టపరిధిలో సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల సమస్యలు, కేసులు, ఫోర్జరీ తదితర అంశాలపై ప్రజలు ఫిర్యాదులు సమర్పించారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని ఎస్పీ సూచించారు. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారి జైస్వాల్ కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లి డంపింగ్ యార్డులో లెగసీ వ్యర్థాల తొలగింపు షురూ

### ప్రజా ఫిర్యాదులపై అధికారుల స్పందన



**రాంపల్లి, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
రాంపల్లి డంపింగ్ యార్డులో పేరుకుపోయిన లెగసీ వ్యర్థాల తొలగింపు పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. ప్రజలు, ప్రజాప్రతినిధుల ఫిర్యాదులపై అధికారులు స్పందించి రామ్‌కీ సంస్థను ఆదేశించడంతో పనులు చేపట్టారు. వ్యర్థాల తొలగింపు పూర్తయ్యే వరకు సంబంధిత అధికారులు పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించనున్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రాంపల్లిలో సెకండరీ కలెక్షన్ ట్రాన్స్‌ఫర్ పాయింట్ ఏర్పాటు చేయడానికి స్థలాన్ని గుర్తించారు. సేకరించిన ఘన వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెసింగ్ కేంద్రాలకు తరలించేలా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. డంపింగ్ యార్డుకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని, అధికారికంగా వెలువడే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని ప్రజలకు సూచించారు.

## గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణ

### భూ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం: మంత్రి పొంగులేటి




**ఆదిలాబాద్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించి తెలంగాణను గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నిర్మల్ కలెక్టరేట్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా భూ సర్వే చేపడుతున్నామని, ప్రతి భూ కమతానికి భూధార్, ఎల్‌పీఎం నంబర్ కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. గ్రామ సభల ద్వారా భూ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించి సర్వేను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో సీసీఎల్‌ఏ లోకేష్‌కుమార్, ప్రత్యేక కార్యదర్శులు రాజీవ్‌గాంధీ హనుమంతు, వి.పి.గౌతమ్, కలెక్టర్లు భవేశ్ మిశ్రా, రాజర్షి షా, హరిత, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, పవార్ రామారావు పటేల్, అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, ఐటీడీఏ పీవో మంద మకరందు, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రెవెన్యూ, గృహ నిర్మాణ, అటవీ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత

### అదనపు కలెక్టర్ భుజంగరావు

**నిజామాబాద్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ప్రజావాణి, సీఎం ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరం పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణికి 107 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అదనపు కలెక్టర్‌తో పాటు డీఆర్వో గీత, జెడ్పీ సీఈవో సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్‌రావు తదితర అధికారులకు అర్జీల రూపంలో సమర్పించారు.

### ఆర్టీఐపై విస్తృత అవగాహన కార్యక్రమాలు

సమాచార హక్కు చట్టం వారోత్సవాల సందర్భంగా ఈ నెల 5 నుంచి 12 వరకు జిల్లా, డివిజన్, మండల స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఆర్టీఐ చట్టంపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## గడ్డం వెంకటస్వామికి ఘన నివాళులు



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 05 (తెలంగాణ వాణి):**
మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి చైర్‌పర్సన్ గొడిశెల సంధ్యారాణి, కమిషనర్ ఎన్. మురళీకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిలర్లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడ్డం వెంకటస్వామి పేదలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి విశేషంగా కృషి చేసిన ప్రజా నాయకుడని కొనియాడారు. ప్రజాసేవకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగి ంచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 22 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాకా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్‌రెడ్డి



**మందమర్రి, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి 97వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్‌రెడ్డి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సింగరేణి పార్కు ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న వెంకటస్వామి విగ్రహానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వెంకటస్వామి జీవితాంతం పోరాడారని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోతుకు సుదర్శన్, కాంపెల్లి సమ్మయ్య, పుల్లూరి లక్ష్మణ్, గుడ్ల రమేష్, ఉపేందర్‌గౌడ్, సంగి సంతోష్, పైడిమల్ల నర్సింగ్, ఆఫీజ్, మంకు రమేష్, నర్సోజి, ఎండీ ఇసాక్, ఎండీ జావిద్‌ఖాన్, ఏడుకోల పవన్‌కుమార్, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సారంగపల్లిలో ఘనంగా కాకా వెంకటస్వామి జయంతి



**మందమర్రి, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
మందమర్రి మండలం సారంగపల్లి గ్రామంలో మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి 97వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కదారి జీవన్‌కుమార్ ఆధ్వర్యంలో వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జీవన్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పలు సంస్కరణలు చేపట్టి, అణగారిన వర్గాలకు అండగా నిలిచిన నాయకుడు కాకా వెంకటస్వామి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాసు సంతోష్‌కుమార్, సుమలత, వేల్పుల శంకర్, నర్సింగోజు తిరుపతి, ఆకుల అంజి, ఎగుడ రాజమల్లు, బచ్చలి రాములు, పెరమండ్ల వెంకటేష్, రామటెంకి తిరుపతి లత, సెగ్గం వెంకటేష్, కమలమనోహర్‌రావు, అసంపల్లి రాజయ్య, మండల సర్పంచులు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

## అభయ--మై ట్యాక్సీ సేఫ్ యాప్ ప్రారంభం

### మహిళలు, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం: సీపీ ఎన్. శ్వేత

**హనుమకొండ, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి టౌన్):**



మహిళలు, ప్రయాణికుల భద్రతకు మరింత భరోసా కల్పించే లక్ష్యంతో రూపొందించిన 'అభయ--మై ట్యాక్సీ సేఫ్' యాప్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రతి ఆటో, ట్యాక్సీ డ్రైవర్ యాప్‌లో తమ వాహన వివరాలను నమోదు చేసుకుని, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి 'అభయ--మై ట్యాక్సీ సేఫ్' స్టిక్కర్ తీసుకుని వాహనాలకు అంటించుకోవాలని సూచించారు. ప్రయాణికులు స్టిక్కర్ ఉన్న వాహనాల్లోనే ప్రయాణించాలని, డ్రైవర్లు మహిళల భద్రతకు ప్రాధాన్యమిస్తూ మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. ట్యాక్సీ డ్రైవర్లకు యాప్ వినియోగం, భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసు కళాబృందం నాటక ప్రదర్శన ద్వారా ట్రాఫిక్ అవగాహన కల్పించింది. కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## రూ.2.80 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

### నాలుగు గ్రామాల్లో లో-వోల్టేజ్ సమస్యకు పరిష్కారం: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కొండాపురం, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
చిలుకూరు మండలం కొండాపురంలో రూ. 2.80 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడంతో కొండాపురం, మాధవగూడెం, రామచంద్రనగర్, ఆర్లగూడెం గ్రామాల్లో లో-వోల్టేజ్ సమస్య పరిష్కారం కానుందని ఎమ్మెల్యే తెలిపారు. మొత్తం 2,257 విద్యుత్ కనెక్షన్లకు ప్రయోజనం చేకూరనుండగా, ఇందులో 1,275 గృహ, 982 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయని పేర్కొన్నారు. రైతులకు స్థిరమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టుల జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా గరిడేపల్లి రాము

**సూర్యాపేట, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**



తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజేజేఏసీ) సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా గరిడేపల్లి రామును నియమించారు. రాష్ట్ర అధ్యక్షుడు తొగరి కరుణాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుంగ చాందిని తెలిపారు. రాము వెంటనే బాధ్యతలు స్వీకరించి, జేఏసీ నిబంధనలను పాటిస్తూ సంస్థ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు, సభ్యులు రాముకు అభినందనలు తెలిపారు.

## చిలుకూరులో అగ్రిమార్ట్ ప్రారంభం

### ప్రారంభించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**చిలుకూరు, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
చిలుకూరు మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అగ్రిమార్ట్‌ను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్రిమార్ట్‌లో రైతులకు అందుబాటులో ఉంచిన వ్యవసాయ ఉత్పత్తులు, సేవలను ఎమ్మెల్యే పరిశీలించారు. రైతులకు అవసరమైన వ్యవసాయ ఉత్పత్తులు ఒకేచోట లభించేలా అగ్రిమార్ట్ ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ పాలకవర్గ సభ్యులు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహం వద్ద బస్ షెల్టర్ నిర్మించాలి



**హసన్‌పర్తి, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
హసన్‌పర్తి పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బస్ షెల్టర్ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. కరీంనగర్, సిద్దిపేట వైపు వెళ్లే ప్రయాణికులు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ఇక్కడి నుంచి బస్సుల్లో రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. బస్సుల కోసం వేచి ఉండే సమయంలో ఎండ, వర్షానికి ఇబ్బందులు పడటంతో పాటు ప్రధాన రహదారిపై నిలబడాల్సి వస్తుండటంతో ప్రమాదాల ముప్పు ఉందన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులను కోరారు.

## అవధూత గిరి మహరాజ్‌ను దర్శించుకున్న తెల్లాపూర్ నాయకులు



**తెల్లాపూర్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జహీరాబాద్ బర్దీపూర్‌లోని దత్తగిరి ఆశ్రమంలో వైరాగ్య శిఖామణి శ్రీశ్రీశ్రీ అవధూత గిరి మహరాజ్‌ను తెల్లాపూర్‌కు చెందిన పలువురు నాయకులు దర్శించుకున్నారు. తెల్లాపూర్ మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు డి. ఇంద్రారెడ్డి, ఎన్. నర్సింహారెడ్డి, సతీష్, ఆంజనేయులు తదితరులు స్వామీజీని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలి

**హనుమకొండ, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి టౌన్):**
ఏఐసీసీ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్రలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పరకాల ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంబేద్కర్ జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత కోసం నినాదాలు చేశారు. ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు, విద్యార్థులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కుసూరు పాషా, సంఘ వెంకట్రాజం,



కూడా చైర్మన్ గుండు సుధారాణి, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్,ఇండియా కూటమి నాయకులు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి నున్న అప్పారావు, టీజేసీ అధ్యక్షులు జిల్లా రాజేంద్రప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి,టీపీసీసీ ఉపాధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దుద్దిల శ్రీనివాస్ బాబు, ఈవీ శ్రీనివాసరావు, బత్తిని శ్రీనివాస్ రావు, యువజన విభాగం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కుల, మత సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయికి ఎంపికైన మల్కాపురం విద్యార్థులు

**చౌటుప్పల్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**
భువనగిరిలోని న్యూ డైమెన్షన్స్ స్కూల్‌లో సోమవారం నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్‌బాల్ ఎంపిక పోటీల్లో చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అండర్--17 బాలుర విభాగంలో అజయ్ కుమార్, ఏ. జస్వంత్, బాలికల విభాగంలో యు. శ్రీజ, యు. మేఘన, బి. నిత్య ఎంపికయ్యారు. అండర్--14 బాలికల విభాగంలో రస్మిక, ఎస్. జాహ్నవి, అక్షిత, తన్మైశ్రీ, బాలుర విభాగంలో ఎస్. అరవింద్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అండర్--17 బాలురు ఈ నెల 12 నుంచి 14 వరకు హైదరాబాద్‌లో, మిగతా విద్యార్థులు వచ్చే నెల మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. విద్యార్థులను ఎంఈఓ గురువారావు, సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్, ఉపసర్పంచ్ నరసింహ, ప్రధానోపాధ్యాయురాలు శోభ, పీడీ భావన, ఉపాధ్యాయులు అభినందించారు.

## తెలంగాణ మీసేవ ఫెడరేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**నర్సంపేట, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వరంగల్ పద్మశాలి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన తెలంగాణ మీసేవ కేంద్రాల నిర్వాహకుల సమావేశంలో మీసేవ ఫెడరేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సామల రాకేశ్, ప్రధాన కార్యదర్శిగా కూచన సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సాజిద్, లావణ్య, సంయుక్త కార్యదర్శులుగా బూర రామ్ ప్రసాద్, రాజు కుమార్, యాకుబ్ తదితరులు ఎన్నికయ్యారు. రాష్ట్రంలోని మీసేవ నిర్వాహకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన భద్రత కోసం సమిష్టిగా కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. మీసేవ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వ శాఖలతో చర్చిస్తామన్నారు. సమావేశంలో పలువురు మీసేవ నిర్వాహకులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ నీటి ట్యాంక్‌ను వ్యక్తిగత పనులకు వినియోగించారా?

### జేపీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు బత్తిని మధు



**వనపర్తి, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
పట్టణంలోని పలు వార్డుల్లో ప్రజలు తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మున్సిపాలిటీకి చెందిన నీటి ట్యాంక్‌ను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాం కృష్ణ వ్యక్తిగత పనులకు వినియోగించుకున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని బీజేపీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు బత్తిని మధు డిమాండ్ చేశారు. మున్సిపల్ వనరులను వ్యక్తిగత అవసరాలకు వినియోగించేందుకు అనుమతి ఇచ్చారా? ఇస్తే ఏ నిబంధనల ప్రకారం ఇచ్చారో అధికారులు స్పష్టం చేయాలని కోరారు. ట్యాంకర్/వాహన వినియోగ వివరాలు, అనుమతులు, సంబంధిత రికార్డులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని బత్తిని మధు కోరారు.

## ఇవి ఎలక్ట్రిక్ స్కూటీ షోరూం ప్రారంభం



**నర్సంపేట, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నర్సంపేట మున్సిపల్ పరిధిలోని మల్లంపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన జగదాంబ ఎం.జి.1 బూమ్ ఈవీ వెహికల్ షోరూంను తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ సోమవారం ప్రారంభించారు. షోరూం ప్రొప్రైటర్లు చల్ల నిరంజన్ రెడ్డి, మోకిరెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ముత్తినేని వెంకన్న, బీరం భరత్‌రెడ్డి, సలావుద్దీన్ అయూబ్‌ఖాన్, శ్రీరామోజు రోజారాణి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, సొసైటీ డైరెక్టర్ మామిళ్ల రాజిరెడ్డి, వార్డు అధ్యక్షుడు మంచినీళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉంటాం

### చైర్మన్, డైరెక్టర్లకు పూర్వ విద్యార్థుల ఘన సన్మానం



**హనుమకొండ, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి టౌన్):**
62వ డివిజన్ సోమిడి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కాజీపేట ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు బుర్ర బాబురావు, దోమలింగారెడ్డి, భద్రకాళి దేవస్థానం డైరెక్టర్ పాలడుగుల ఆంజనేయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సుంచు అశోక్, మర్యాల కృష్ణ మాట్లాడుతూ తమ బాల్య మిత్రులు కీలక పదవులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ పార్టీలకు అతీతంగా సేవ చేయాలని ఆకాంక్షించారు. చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సన్మానం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు, రుణాలు అందించడంతో పాటు పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు చేరువ చేస్తామని, రైతుల సమస్యల్లో అండగా నిలుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకటేష్, రాజిరెడ్డి, అనిల్, గోవర్ధన్, శేషాద్రి, దయాసాగర్ ,కుమారస్వామి8 వీరస్వామి, యాదగిరి, జక్కుల సదానందం యాదవ్, కేదార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 54 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు



**పాలకుర్తి, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 54 మంది లబ్ధిదారులకు రూ.54,00,864 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వరాహి బ్యాంక్వెట్ హాల్ ప్రారంభం

**పటాన్‌చెరు, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



: పటాన్‌చెరులో వరాహి బ్యాంక్వెట్ హాల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావుతో కలిసి బీజేపీ తెల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు రాంబాబు గౌడ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు పాల్గొన్నారు



## భవిత సెంటర్ ప్రారంభం

### ప్రారంభించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**చిలుకూరు, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
చిలుకూరు మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్, ఎంఆర్‌సీ ప్రాంగణంలో సమగ్ర శిక్ష నిధులు రూ.9 లక్షలతో నిర్మించిన భవిత సెంటర్‌ను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సెంటర్‌లోని సౌకర్యాలను పరిశీలించిన ఎమ్మెల్యే.. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు విద్య, శిక్షణ, సహాయక సేవలు అందించడంలో భవిత సెంటర్లు కీలకమని అన్నారు. విద్యార్థుల సామర్థ్యాల అభివృద్ధికి ఉపాధ్యాయులు, అధికారులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్అండ్‌బీ రోడ్డుపై ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

### ప్రజావాణిలో వినతిపత్రం అందజేసిన కొమ్ము గణేష్

**నాంపల్లి, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



చండూరు దోనిపాముల నుంచి కొంపల్లి వరకు జరుగుతున్న ఆర్అండ్‌బీ రోడ్డు విస్తరణ పనుల్లో నిర్మిస్తున్న మోరీల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టివ్ సూచికలు ఏర్పాటు చేయాలని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ కోరారు. ఈ మేరకు ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. రాత్రివేళ మోరీలు వాహనదారులకు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. పనులు పూర్తయ్యే వరకు నిర్మాణ ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు, రాత్రివేళ కనిపించే భద్రతా ఏర్పాట్లు చేయాలని కోరారు.

## వజ్రమ్మ జ్ఞాపకార్థం పేద విద్యార్థినికి రూ.25 వేల సాయం



**చౌటుప్పల్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
: కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజ్‌గౌడ్ మాతృమూర్తి కీర్తిశేషులు పబ్బు వజ్రమ్మ జ్ఞాపకార్థం మల్కాపురం గ్రామానికి చెందిన పేద విద్యార్థినికి ఉన్నత చదువుల కోసం రూ. 25 వేల ఆర్థిక సాయం అందించారు. చౌటుప్పల్‌లో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమంలో ఈ సాయం అందజేశారు. విద్యార్థిని ఉన్నత విద్యను విజయవంతంగా పూర్తి చేసి మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యకు చేయూతనివ్వడంపై పలువురు అభినందించారు.

## పబ్బు వజ్రమ్మ దశదినకర్మకు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధుల హాజరు



**చౌటుప్పల్, అక్టోబర్ 5(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజ్ గౌడ్ మాతృమూర్తి కీర్తిశేషులు పబ్బు వజ్రమ్మ పరమపదించిన సందర్భంగా సోమవారం నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధుల సమక్షంలో జరిగింది.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు హాజరై పబ్బు రాజ్ గౌడ్ ని పరామర్శించి, పబ్బు వజ్రమ్మ గారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సందర్భంగా వజ్రమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లెల ఆదిత్య రెడ్డి



**వనపర్తి, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
హైదరాబాద్ చాదర్‌ఘాట్‌లోని గ్రాండ్ ఇంపీరియల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన స్వర్గీయ డి. నాగరాజు దశదినకర్మ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఏఐపీసీ అధ్యక్షులు, వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డా. జిల్లెల ఆదిత్య రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి నికేష్ పాల్గొన్నారు. నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



# రైతులకు అండగా ఉంటాం

## చైర్మన్, డైరెక్టర్లకు పూర్వ విద్యార్థుల ఘన సన్మానం



**హనుమకొండ, అక్టోబర్ 5 ((తెలంగాణ వాణి)**
62వ డివిజన్ సోమిడి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కాజీపేట ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు బుర్ర బాబురావు, దోమలింగారెడ్డి, భద్రకాళి దేవస్థానం డైరెక్టర్ పాలడుగుల ఆంజనేయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సుంచు అశోక్, మర్యాల కృష్ణ మాట్లాడుతూ తమ బాల్య మిత్రులు కీలక పదవులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ పార్టీలకు అతీతంగా సేవ చేయాలని ఆకాంక్షించారు. చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సన్మానం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు, రుణాలు అందించడంతో పాటు పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు చేరువ చేస్తామని, రైతుల సమస్యల్లో అండగా నిలుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకటేష్, రాజిరెడ్డి, అనిల్, గోవర్ధన్, శేషాద్రి, దయాసాగర్ ,కుమారస్వామి8 వీరస్వామి, యాదగిరి, జక్కుల సదానందం యాదవ్, కేదార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వల్లభ్ నగర్ పాఠశాలపై అధికారులు దృష్టి సారించాలి

- కలెక్టర్‌కు బీజేపీ నాయకుల వినతి
- ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ



**వనపర్తి, అక్టోబర్ 5 ( ((తెలంగాణ వాణి)**
వనపర్తి పట్టణంలోని వల్లభ్ నగర్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సుమారు 210 మంది విద్యార్థులకు కేవలం రెండు తరగతి గదులు మాత్రమే ఉండటంతో పాటు కనీస మౌలిక వసతులు లేకపోవడంపై బీజేపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తిని మధు ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పాఠశాలకు అదనపు తరగతి గదులు, భోజనశాల, విద్యార్థుల భద్రతకు గేటు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని కోరారు. సమస్యను పరిశీలించి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బా. శెట్టి శ్రీను, 26వ వార్డు కౌన్సిలర్ విజయ్ సాగర్, మహిళా నాయకురాలు మంగ, నాయకులు చిన్న రాయుడు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీని తొలగించాలి: ఇండియా కూటమి

## ఓట్ల అవకతవకలకు వ్యతిరేకంగా రేపు కరీంనగర్‌లో భారీ మార్చ్



**కరీంనగర్, అక్టోబర్ 5 ((తెలంగాణ వాణి)**
సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో కరీంనగర్‌లో సంయుక్త సమావేశం నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ, ఫార్వర్డ్ బ్లాక్, తెలంగాణ జన సమితి నాయకులు పాల్గొన్నారు. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఎన్నికల సంఘం పనితీరు, ఓట్ల అవకతవకలపై రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా ప్రజలను భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ పోరాటం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నెల 6న ఉదయం 10 గంటలకు కరీంనగర్ ఇందిరా చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ మార్చ్ నిర్వహించి, అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, సీపీఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి, తేజదీప్ రెడ్డి, జిన్నం ప్రసాద్, అంజన్ కుమార్, సత్తు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా



**రాయికోడ్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి)**
మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సహకారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి. కేదారినాథ్ పాటిల్ తెలిపారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. ఆంజయ్య ఆధ్వర్యంలో నల్లంపల్లి చౌరస్తాలోని పట్లోళ్ల ఫంక్షన్ హాల్‌లో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేదారినాథ్ పాటిల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ సురేష్ షెట్కార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుని పార్టీ అభివృద్ధికి పనిచేస్తానన్నారు.జి. ఆంజయ్య మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను అధిష్ఠానం గుర్తిస్తుందని, అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం నూతన అధ్యక్షుడు కేదారినాథ్ పాటిల్‌ను సన్మానించగా, మాజీ మండల అధ్యక్షుడు బాలాజీ నర్సింలుకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహమ్మద్ రఫిక్ మియా, శశికాంత్ పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ నజీర్ పటేల్,కుస్నూర్ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, నాయకులు గొల్ల విట్టల్, బసలింగప్ప ఉమర్ ఖాన్, మారుతీ తదితరులు పాల్గొన్నారు

# నర్సంపేట ఆర్టీసీ డిపోను నిర్వీర్యం చేయొద్దు

- తగ్గించిన బస్సు సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలి
- డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసిన ఏఐఎఫ్‌డీడబ్ల్యూ



**నర్సంపేట, అక్టోబర్ 5(తెలంగాణ వాణి)**
నర్సంపేట ఆర్టీసీ డిపో నుంచి వివిధ ప్రాంతాలకు నడుస్తున్న బస్సు సర్వీసులను తగ్గించడం వల్ల వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఏఐఎఫ్‌డీడబ్ల్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ, జిల్లా కార్యదర్శి కనకం సంధ్య అన్నారు. ఈ మేరకు డిపో మేనేజర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నర్సంపేట--నిజామాబాద్ మార్గంలో గతంలో 15--17 సర్వీసులు ఉండగా ప్రస్తుతం గణనీయంగా తగ్గాయని తెలిపారు. ఆదిలాబాద్, శ్రీశైలం, భద్రాచలం తదితర సుదూర మార్గాల్లోనూ సర్వీసులను తగ్గించారని పేర్కొన్నారు. డిపో నుంచి ఇతర ప్రాంతాలకు బస్సులు తరలించినట్లు వస్తున్న సమాచారంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణలు, బదిలీలతో డ్రైవర్లు, కండక్టర్ల కొరత ఏర్పడిందని, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని కూడా తొలగించినట్లు సమాచారం ఉందన్నారు. ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో బస్సులు, సిబ్బందిని పెంచాల్సింది పోయి సర్వీసులను తగ్గించడం సరికాదన్నారు. తగ్గించిన అన్ని బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని, ఇతర డిపోలకు తరలించిన బస్సులను తిరిగి తీసుకురావాలని, అవసరమైన కొత్త బస్సులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లు, కండక్టర్ల ఖాళీలను భర్తీ చేసి గ్రామీణ ప్రాంతాలకు అదనపు ట్రిప్పులు నడపాలని కోరారు. డిపోలో గతంలో, ప్రస్తుతం ఉన్న బస్సుల సంఖ్య, రూట్లు, ట్రిప్పులు, ఖాళీ పోస్టులు తదితర పూర్తి గణాంకాలను ప్రజలకు వెల్లడించాలని అన్నారు. ప్రజా రవాణా ప్రజల హక్కు అని, నర్సంపేట డిపోను నిర్వీర్యం చేయకుండా బలోపేతం చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ప్రజా రవాణా హక్కుల కోసం ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి కనకం సంధ్య, జిల్లా సహాయ కార్యదర్శి మార్త. సుధ, జిల్లా కమిటీ సభ్యురాలు గణిపాక. బిందు పాల్గొన్నారు

# లంచం మత్తులో ఖాకీలు సీఐ, ఎస్సైలపై ఎస్పీ వేటు

- తహసీల్దార్ ఆర్డర్లకే దిక్కులేదు
- తిమ్మాపూర్ సీఐ, ఎస్సైల అరాచక వసూళ్లపై సీపీ సంచలన వేటు
- జేసీబీ, ట్రాక్టర్ల రిలీజ్ కోసం లక్ష డిమాండ్.
- . వైన్ షాప్‌లో “ఫోన్ పే” వసూళ్లు
- అధికారికంగా చలానాలు కట్టినా, తహసీల్దార్ ఆర్డరిచ్చినా తగ్గని ఖాకీల బరితెగింపు



**తిమ్మాపూర్ అక్టోబర్ 5 ((తెలంగాణ వాణి)**
ఖాకీల అండతో ఎవరిని పడితే వారిని పీడించవచ్చు.. చట్టాలు, నిబంధనలు మా కింది చుట్టే అనుకున్న కొందరు పోలీసు అధికారుల ఆటలు సాగలేదు. బాధితుల కన్నీళ్లను బేరం పెట్టి, ప్రభుత్వ ఉత్తర్వులనే బేఖాతరు చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడిన తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్, ఎల్ఎండీ ఎస్సై అన్వర్‌లతో పాటు ఓ కానిస్టేబుల్‌ను జిల్లా సీపీ ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ సంచలన ఆదేశాలు జారీ చేశారు. తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన బాబు అనే వ్యక్తికి చెందిన జేసీబీ, ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. వాటిని విడిపించుకోవడానికి వెళ్లిన బాధితుడిని చూసి సీఐ రమేష్, ఎస్సై అన్వర్ కక్కుర్తి పడ్డారు. వాహనాలు రోడ్డెక్కాలంటే రూ. లక్ష ఇవ్వాల్సిందేనంటూ హుకుం జారీ చేశారు. బాధితుడు బ్రతిమిలాడటంతో రూ. 50 వేలకు బేరం కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా మొదట రూ. 10 వేలు నగదు రూపంలో గుంజారు. ఆ తర్వాత మిగతా సొమ్ములో రూ. 20 వేలను నేరుగా స్థానిక విఘ్నేశ్వర వైన్స్ నిర్వాహకులకు ఫోన్ పే చేయించుకున్నారు. ఆ డబ్బులను ఒక కానిస్టేబుల్ ద్వారా గుంజుకుని ఖాకీలు తమ వక్రబుద్ధిని చాటుకున్నారు. నిబంధనల ప్రకారం బాధితుడు బాబు ప్రభుత్వ ఖజానాకు ట్రాక్టర్లకు రూ. 15 వేలు, జేసీబీకి రూ. 10 వేల చొప్పున డీడీలు కట్టి చలానాలు సమర్పించాడు. ఇవన్నీ పరిశీలించిన తిమ్మాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి సదరు వాహనాలను తక్షణమే విడుదల చేయాలంటూ స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశారు. తహసీల్దార్ రిలీజ్ ఆర్డర్ కాపీని పట్టుకుని ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన బాధితుడికి స్టేషన్లో ఊహించని షాక్ తగిలింది. తహసీల్దార్ ఆర్డరిస్తే మాకేంటి.. మాకు ఇవ్వాల్సిన లక్ష ఇస్తేనే బండి బయటకు వెళ్తుంది.. లేదంటే మీ బండ్లను కోర్టుకు పంపిస్తాం అంటూ స్టేషన్ లోనే విచక్షణారహితంగా బెదిరింపులకు దిగారు.ఖాకీల బరితెగింపుతో మనోవేదనకు గురైన బాధితుడు దిక్కుతోచని స్థితిలో మీడియాను ఆశ్రయించి తన గోడును వెళ్లబోసుకున్నాడు. ఈ దారుణ వసూళ్ల వ్యవహారంపై సోమవారం ప్రముఖ దినపత్రికల్లో వచ్చిన కథనాలు పోలీసుశాఖలో ప్రకంపనలు సృష్టించాయి. ఈ ఉదంతంపై తీవ్రంగా స్పందించిన జిల్లా సీపీ వెంటనే అంతర్గత విచారణకు ఆదేశించారు. ప్రాథమిక విచారణలో లంచం డిమాండ్లు, ఫోన్ పే వసూళ్లు, తహసీల్దార్ ఆర్డర్లను బేఖాతరు చేసిన వైనం అన్నీ అక్షరాల నిజమని తేలడంతో.. సీఐ రమేష్, ఎస్సై అన్వర్, సహకరించిన కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయడమే తరువాయి అన్నట్లుగా ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు పంపిస్తూ అడుగులు వేయించారు. రక్షించాల్సిన పోలీసులే దోపిడీకి దిగితే జరిగే పరిణామాలు ఎలా ఉంటాయో ఈఘటన మరోసారి నిరూపించింది.

# నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలి

- ఇస్నాపూర్ పోలీస్ స్టేషన్‌కు 2 ఎకరాలు
- కొల్లూరు మిగులు భూమిని స్థానిక అవసరాలకే వినియోగించాలి
- కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి భేటీ



**పటాన్‌చెరు, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి)**
పటాన్‌చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కోరారు. సోమవారం సంగారెడ్డిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్‌తో ఎమ్మెల్యే సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఘనాపూర్, ఈదుల నాగులపల్లి, కర్దనూరు చౌరస్తా, వెలిమల తండా ప్రాంతాల్లో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని కోరారు. అలాగే ఇస్నాపూర్‌లో మంజూరైన నూతన పోలీస్ స్టేషన్ శాశ్వత భవన నిర్మాణానికి సర్వే నంబర్ 496లో రెండు ఎకరాల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కొల్లూరులో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం కేటాయించిన 145 ఎకరాల్లో మిగిలిన భూమిని ఇతర అవసరాలకు మళ్లించకుండా స్థానిక ప్రజా అవసరాలకే వినియోగించాలని కోరారు. మోడల్ మార్కెట్, వివిధ మతాల స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని సూచించారు. అలాగే అర్హులైన జర్నలిస్టులకు స్థలాల కేటాయింపును పరిశీలించాలని కలెక్టర్‌ను కోరారు. ఎమ్మెల్యే ప్రస్తావించిన అంశాలపై కలెక్టర్ ప్రతీక్ జైన్ సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కార్మికుల ఆశాజ్యోతి కాక వెంకటస్వామి

## వెల్గటూర్‌లో ఘనంగా కాక 97వ జయంతి వేడుకలు.. పేదలకు అన్నదానం

**వెల్గటూర్, అక్టోబర్ 5 ( ((తెలంగాణ వాణి)**
: ప్రజా నాయకుడు, పేదల పక్షపాతి గడ్డం వెంకటస్వామి (కాక) సేవలు చిరస్మరణీయమని వెల్గటూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు మేరకు సోమవారం వెల్గటూర్‌లో కాక 97వ జయంతి వేడుకలు నిర్వహించారు. కాక చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాజీ ఎంపీపీ ఎండీ రజియా బషీర్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ కాక కార్మికుల హక్కుల కోసం, ముఖ్యంగా సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడారని కొనియాడారు. ఆయన ప్రజా జీవితంలో ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అందించిన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మెరుగు మురళీ గౌడ్, గుండాటి సందీప్ రెడ్డి, బందెల ఉదయ్, బుద్దె రవి, జూపాక ప్రవీణ్, దావుల శశి, రామిల్ల లక్ష్మణ్, బొప్పు తిరుపతి, భూపతి నరేష్, గుమ్ముల అజయ్, వెలగందుల సంతోష్, బరుపటి జనార్ధన్, రాపాక రాయకోటయ్య, మన్నె జితేందర్, పాకాల నరేష్, రత్నాకర్, గుమ్ముల వెంకటేష్, బరుపటి మహేష్, కొత్త రవి, నలమల్ల సురేష్, కంటెం ప్రవీణ్, మధు, రాజు, అల్లం సంతోష్ తదితరులు పాల్గొన్నారు






# రాంపల్లిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ

**నాగారం, అక్టోబర్ 5 ( (తెలంగాణ వాణి)**
నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లిలో సోమవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. కార్డుల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నిత్యావసర సరుకులు, ఇతర ప్రభుత్వ సదుపాయాలు పొందేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రజావాణికి రెండు ఫిర్యాదులు



**నాగిరెడ్డిపేట, అక్టోబర్ 6 ( ((తెలంగాణ వాణి)**
: నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి రెండు ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట్ రెడ్డి, ఎంపీవో ప్రభాకర్ చారి, మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి, పశువైద్యాధికారి రవికుమార్, ఐకేపీ ఏపీఎం దత్తు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ



**నాగిరెడ్డిపేట, అక్టోబర్ 5 ( ((తెలంగాణ వాణి)**
గోపాల్‌పేట్ గ్రామంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు తిమ్మాయిపల్లి పోచమ్మ, వేల్పుకుంట నవనీతలకు ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. నూతనంగా గృహప్రవేశం చేసిన మరి యమ్మ, తిమ్మాయిపల్లి మంజులకు గోడ గడియారాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ గ్రామ సర్పంచ్ రాఘవపల్లి వంశీకృష్ణ గౌడ్, పంచాయతీ కార్యదర్శి సలీం, ఉప సర్పంచ్ గులాం హుస్సేన్, ఫరీద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇమామ్, యాదగిరి, రాజు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కెప్టన్ స్మిత్ మచ్చర్ ఆరోగ్యం బాగుపడాలని ప్రత్యేక పూజలు.



**పెద్ద శంకరం పేట, అక్టోబర్ 5, (తెలంగాణ వాణి)**
కెప్టన్ స్మిత్ మచ్చర్ భారత సంతతి కి చెందిన గుజరాతీ పైలెట్. మొన్న దుబాయ్ పై విమానం లో పైలెట్ గా విధులు నిర్వహిస్తున్న సమయం లో కో పైలెట్ ఆకస్మిక దాడి లో తీవ్రంగా గాయ పడిన గాని, తన ప్రాణాలను ఫణంగా పెట్టి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన తీరు అభినందనీయం. కెప్టన్ స్మిత్ మచ్చర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. వారి ఆరోగ్యం బాగు పడాలని వారు త్వరగా కోలుకోవాలని పెద్ద శంకరం పేట శివాలయంలో మండల బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సామూహిక మహా మృత్యుంజేయ జపములు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర డి డి ఎన్ అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్ర శేఖర్, మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణ శర్మ, రాజేశ్వర్ రావు, బోగయ్య గారి. నాగరాజు శర్మ, రాము, క్రాంతి లాలు, సీతారాం, అభిలాష్ శర్మ, సంగన్న పంతులు, రంగా చారి, గిరిధర్ శర్మ, కిషన్ రావు తది తరులు పాల్గొన్నారు.

# యూనిఫాంల నాణ్యత పరిశీలించిన విజిలెన్స్ అధికారి

**కోరుట్ల రూరల్, అక్టోబర్ 5(తెలంగాణ వాణి)**



కోరుట్ల మండలం నాగులపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను విజిలెన్స్ అధికారి రాజేశ్వర్ సందర్శించి మహిళా సంఘాల ఆధ్వర్యంలో కుట్టించిన పాఠశాల యూనిఫాంల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందాయా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి గంగాజల-భాస్కర్, జిల్లా అదనపు డీఆర్‌డీఓ పి.సునీత, డీపీఎం నారాయణ, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, ఏపీఎం సమత, సీసీ రాజశ్రీ, వీఓఏ రాజశేఖర్, వీవో అధ్యక్షురాలు సింగిరెడ్డి భాగ్య, టైలర్లు పాల్గొన్నారు.

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



# దళితుల సమాధుల ధ్వంసం.. దుర్మార్గ చర్య

## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: సర్పంచ్ గోదారి రాజేంద్ర ప్రసాద్



**శంకరపట్నం, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి)**
: కేశవపట్నంలో దళితుల సమాధి ధ్వంసం ఘటనపై గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్ర ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నెలల క్రితం మృతి చెందిన గోదారి మల్లయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు రమేష్, సమ్మయ్య నిర్మించిన సమాధిని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి, చిత్రపటాన్ని పడగొట్టారని తెలిపారు. నేతకాని కుల సంఘం పెద్దలతో కలిసి సమాధిని పరిశీలించిన సర్పంచ్.. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. స్మశాన వాటికల భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ అధికారులు హద్దులు గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గొల్లిపెల్లి శ్రీనివాస్, దుర్గం నరేష్, మారుతి, బిక్షపతి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజేష్ స్మారకంగా హెల్మెట్ల పంపిణీ

## హెల్మెట్ ప్రాణ రక్షణ కవచం: ఎమ్మెల్యే కవ్వంపల్లి




**శంకరపట్నం, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కన్నాపూర్ గ్రామానికి చెందిన చిలివేరి రాజేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాజేష్ తండ్రి ఆగయ్య, సోదరుడు వెంకటేశులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజేష్‌ను కోల్పోయిన బాధ మరే కుటుంబానికీ కలగకూడదనే ఉద్దేశంతో హెల్మెట్ల పంపిణీ చేపట్టడం అభినందనీయమన్నారు. హెల్మెట్ కేవలం ట్రాఫిక్ నిబంధన కాదని, ప్రాణ రక్షణ కవచమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, వేగ నియంత్రణ పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, హుజురాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్ గోపగోని బసవయ్య గౌడ్, కీసర సంపత్, గాజుల మహేష్, మాజీ సర్పంచ్ తాటికొండ సదానందం, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెంచికల్‌పేట్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం

## చిన్నారులకు అన్నప్రాశన.. పోషకాహారంపై అవగాహన



**కమాన్‌పూర్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేట్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో 'పోషణ మాసం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం ప్రాధాన్యత, సమతులాహారం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులకు సర్పంచ్, అధికారుల సమక్షంలో అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదలకు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సూర్యకళ, ఏఎన్ఎం మేటిల్డ, అంగన్‌వాడీ టీచర్లు కౌసల్య, ఈశ్వరి, ఆశా కార్యకర్తలు కల్యాణి, సుమలత, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బాధలో ఉన్న కుటుంబాలకు భరోసా

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



**హావెలిఘనపూర్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి)**
ఆప్తులను కోల్పోయి విషాదంలో ఉన్న కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శించి అండగా నిలిచారు. మృతుల పార్థివదేహాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. మండలంలోని బూరుపల్లి మాజీ సర్పంచ్ చెన్న గౌడ్ తండ్రి కిష్ట గౌడ్, సుల్తాన్‌పూర్ తండాకు చెందిన అరిగి శ్రావణి, స్కూల్ తండాకు చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు రంజిత్ నాయక్ తండ్రి కేతావత్ రూప్‌సింగ్ నాయక్ మృతిచెందిన విషయం తెలుసుకున్న తిరుపతిరెడ్డి ఆయా కుటుంబాలను పరామర్శించారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యారెడ్డి, సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మెదక్ డిపోలో ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ప్రచార శిబిరం



**మెదక్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
టీజీఎస్ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల నేపథ్యంలో ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ మెదక్ డిపో ఎన్నికల ప్రచార శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికా భూపతిరాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్ తదితరులు పాల్గొని యూనియన్‌కు మద్దతు తెలిపారు. యూనియన్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జ్ మేడి రాధాకిషన్ రావు మాట్లాడుతూ ఉద్యోగుల విలీనం, ఉద్యోగ భద్రత, పనిభారం తగ్గింపు, సమాన పనికి సమాన వేతనం వంటి కార్మికుల డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. యూనియన్‌ను బలోపేతం చేయాలని కోరారు. మెదక్ డిపోలోని 244 మంది ఓటర్లు అక్టోబర్ 9న జరిగే ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటు వేసి యూనియన్‌ను గెలిపించాలని చైర్మన్ రాధికా భూపతిరాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీ పి. శ్రీనివాసరెడ్డి, శ్రీ షాకయ్య, శ్రీ సుబ్బారావు, డిపో కమిటీ అధ్యక్షులు పడిగ నర్సింహులు, కార్యదర్శి జె. సంగమేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఎజాజుద్దీన్, అదనపు కార్యదర్శి కొత్త రాజు తదితరులు పాల్గొన్నారు అలాగే ముజీబ్, రాములు, మహిళా ప్రతినిధులు సౌజన్య, జ్యోతి, సుజాత, విజయలక్ష్మి, పి. శ్రీనివాస్, సత్యం, శేఖర్, కండక్టర్ శ్రీనివాస్, రహీమ్ ఉద్దీన్, ఏడీసీ రహ్మాన్ తదితరులతో పాటు 100 మందికి పైగా ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు

# గ్రామ శాఖ అధ్యక్షులకు ఘన సన్మానం



**మానకొండూరు, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
మానకొండూరు మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2023 శాసనసభ ఎన్నికల్లో మానకొండూరు మండలం నుంచి పార్టీకి 11 వేల మెజార్టీ రావడంలో గ్రామ శాఖ అధ్యక్షుల కృషి అభినందనీయమన్నారు. వారి సేవలను గుర్తించి మండల, జిల్లా స్థాయిలో తగిన పదవులు కల్పించేందుకు సహకరిస్తానని తెలిపారు. నూతన అధ్యక్షులతో కలిసి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

# వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం



**ధర్మారం, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి (కాక) 97వ జయంతి వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లావుడ్య రూప్లా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వెంకటస్వామి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలపై ఆయన చేసిన పోరాటం, తెలంగాణ అభివృద్ధికి అందించిన సేవలు గుర్తుండిపోతాయన్నారు. ప్రజల హక్కుల కోసం ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొడారి హమ్మయ్య, మాజీ వైస్ ఎంపీపీ మేడ వేణి తిరుపతి, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ లు అరిగే లింగయ్య, కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశం గౌడ్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు దాగేటి ఉదయ్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోగాల తిరుపతి, నాయకులు బద్దం అజయ్ పాల్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎలిగేటి మల్లేశం, నాయకులు ఓరెమ్ చిరంజీవి, జనగామ తిరుపతి, దేవి కిషోర్, కంసాని ఎల్లయ్య, లావణ్య తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, కాక అభిమానులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలి

## ట్రాఫిక్ సీఐ బి. రాజేశ్వరరావు




**రామగుండం, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించి ప్రమాదాలను నివారించాలని ట్రాఫిక్ సీఐ బి. రాజేశ్వరరావు సూచించారు. రామగుండం సీపీ, ట్రాఫిక్ ఏసీపీ చి. శ్రీనివాస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. రాంగ్ రూట్, ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడం నివారించాలని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. సమావేశంలో ఎస్ఐ ఎన్. రామరాజు పాల్గొన్నారు.

# వేంపల్లి, వెంకట్రావుపేటకు ఆర్టీసీ బస్సు నడపాలి

## ప్రజావాణిలో సర్పంచ్ కనుముల వెంకటేష్ ఫిర్యాదు



**మల్లాపూర్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
వేంపల్లి, వెంకట్రావుపేట గ్రామాలకు జగిత్యాల డిపో నుంచి ఆర్టీసీ బస్సు నడపాలని వెంకట్రావుపేట సర్పంచ్ కనుముల వెంకటేష్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మెట్‌పల్లి నుంచి ఆయా గ్రామాలకు అదనపు బస్సులు నడపాలని కోరుతూ అధికారులకు దరఖాస్తు సమర్పించారు.

# ఘనంగా గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి వేడుకలు



**కరీంనగర్, అక్టోబర్ 5 (తెలంగాణవాణి ప్రతినిధి)**
కార్మికులు, పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన కార్మిక పక్షపాతి, సామాజిక సేవకుడు గడ్డం వెంకటస్వామి (కాకా) అని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కొనియాడారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కాకా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు పలువురు అధికారులు కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
దేశ ప్రగతికి కార్మికులే పునాది అని విశ్వసించిన వెంకటస్వామి, కార్మికులకు "డిగ్నిటీ ఆఫ్ లేబర్" గౌరవం లభించేందుకు కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. పేదలు, గుడిసెల్లో నివసించే ప్రజల సంక్షేమంతో పాటు సామాజిక అసమానతల నిర్మూలనకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

## ఎంపీడీవో సుమలత



**ధర్మారం, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
ప్రజా ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ధర్మారం ఎంపీడీవో వేముల సుమలత సూచించారు. సోమవారం పట్టణంలోని పలు వాణిజ్య దుకాణాలను సర్పంచ్, పాలకవర్గ సభ్యులతో కలిసి సందర్శించి పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి, దుకాణం నుంచి తడి, పొడి, ప్రమాదకర, పారిశుద్ధ్య వ్యర్థాలను గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య వాహనాలకే అందించాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, కాల్చడం చేస్తే రూ.5 వేల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. చిరు వ్యాపారులు రహదారులపై తోపుడు బండ్లు ఏర్పాటు చేయకుండా పార్కింగ్‌కు ఇబ్బంది కలగకుండా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ దాగేటి రాజేశ్వరి, ఉప సర్పంచ్ ఎలిగేటి మల్లేశం, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సంతోష్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం

**కోరుట్ల రూరల్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
కోరుట్ల మండలంలోని పైడిమడుగు, అయిలాపూర్, యూసుఫ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి చదువు, విద్యా వాతావరణం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు భవిష్యత్తుకు కీలకమని, విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదవాలని సూచించారు. ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధమై మంచి మార్కులు సాధించాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, సర్పంచులు పల్లి రాణిరాజు, దావణపెల్లి రామకృష్ణ, ఉప సర్పంచ్ వనపర్తి సౌమ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాల్లో వైద్య శిబిరాలు



**ధర్మారం, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
ధర్మారం మండలంలోని మల్లాపూర్, ఖిలావనపర్తి గ్రామాల్లో నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. డాక్టర్ సుస్మిత పర్యవేక్షణలో జరిగిన శిబిరాల్లో మొత్తం 209 మందికి వైద్య పరీక్షలు, చికిత్స అందించారు. ఖిలావనపర్తిలో 96 మందికి చికిత్స అందించగా, జ్వర లక్షణాలున్న వారికి మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించారు. మల్లాపూర్‌లో 113 మందికి వైద్య సేవలు అందించి, జ్వర లక్షణాలున్న ముగ్గురికి పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ సుస్మిత తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు మంద శ్రీనివాస్, మోతే కనుకయ్య, ఉప సర్పంచులు నేరెళ్ల మధు, కావ్య, పంచాయతీ కార్యదర్శి సతీష్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కాక 97వ జయంతి వేడుకలు

## కాక వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం: శైలేందర్ రెడ్డి





**వెల్గటూర్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
వెల్గటూర్ మండల కేంద్రంలో మాజీ కేంద్ర మంత్రి కాక గడ్డం వెంకటస్వామి 97వ జయంతి వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాక చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం మాజీ ఎంపీపీ ఎండీ రజియా బషీర్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదలు, సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కాక వెంకటస్వామి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా వివిధ హోదాల్లో ప్రజలకు సేవలందించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్య పరిష్కరించాలంటూ ప్రజావాణిలో దంపతుల ఫిర్యాదు

## పలుమార్లు అధికారులను కలిసినా స్పందన లేదని ఆవేదన

**వెల్గటూర్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి)**
: భూ సమస్య పరిష్కారం కోసం మండల స్థాయి అధికారుల చుట్టూ పలుమార్లు తిరిగినా ఫలితం లేకపోవడంతో వెల్గటూర్‌కు చెందిన మూగల పూల రాణి, నర్సయ్య దంపతులు సోమవారం జగిత్యాల జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తమ భూ సమస్య చాలాకాలంగా పెండింగ్‌లో ఉందని, అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందన లేదని నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. ఫిర్యాదుపై స్పందించిన జిల్లా యంత్రాంగం సంబంధిత అధికారులకు ఎండోర్స్ చేసి, సమస్యను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని దంపతులు కోరారు.



## సంజయ్ కుమార్ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం

### పుట్టినరోజు సందర్భంగా బదిరుల పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, పెన్నుల పంపిణీ





**హనుమకొండ, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
చిన్న వయస్సులోనే క్యాన్సర్‌తో మృతి చెందిన నలుబాల సంజయ్ కుమార్ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమం నిర్వహించారు. సోమవారం సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆయన చదువుకున్న ప్రగతినగర్‌లోని శ్రీ వెంకటేశ్వర బదిరుల పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు, పెన్నులు పంపిణీ చేశారు. సంజయ్ కుమార్ ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు ఇదే పాఠశాలలో విద్యనభ్యసించిన నేపథ్యంలో కుటుంబ సభ్యులు ఆయన జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల ప్రిన్సిపాళ్లు లక్ష్మీనరసమ్మ, పద్మనాభం, సిబ్బంది సంజయ్ కుమార్‌ను స్మరించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. పూర్వ విద్యార్థులు, కుటుంబ సభ్యులు, పాఠశాల సిబ్బంది పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట

### కొండపాక వాగు వద్ద ట్రాక్టర్ల రాకపోకల మార్గానికి కందకం





**వీణవంక, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
వీణవంక మండలం కొండపాక గ్రామ సమీపంలోని వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలింపును అడ్డుకునేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. అక్రమ ఇసుక రవాణాకు ఉపయోగిస్తున్న మార్గాన్ని గుర్తించిన ఎస్ఐ అవుల తిరుపతి సిబ్బందితో కలిసి జేసీబీ సహాయంతో అక్కడ కందకం ఏర్పాటు చేసి ట్రాక్టర్ల రాకపోకలను అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా వాగులు, నదుల నుంచి ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. పోలీసుల ఏర్పాటు చేసిన అడ్డంకులను తొలగించి అక్రమ రవాణాకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మండలంలో ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### దేవంపల్లిలో అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రత్యేక అధికారి



**తిమ్మాపూర్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి)**
మానకొండూరు మండలం దేవంపల్లి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మండల ప్రత్యేక అధికారి దేవసాని సరస్వతి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని పరిశీలించి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వీవో భవనం, నూతన ఆరోగ్య ఉపకేంద్రం కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వరలక్ష్మి, సర్పంచ్ బండారిపల్లి శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి సుష్మా, ఏఈ వెంకన్న, వార్డు సభ్యుడు యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో ప్రమాదకర వాలు!

### మట్టితో జారుడుగా మారిన దారిలో ద్విచక్రవాహనం అదుపుతప్పి విద్యార్థికి గాయాలు

**కరీంనగర్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
కరీంనగర్ జ్యోతినగర్‌లోని సెయింట్ జాన్స్ పాఠశాల ఆవరణలో వాలుదారిపై మట్టి పేరుకుపోవడంతో సోమవారం ప్రమాదం చోటుచేసుకుంది. విద్యార్థిని పాఠశాలలో దింపేందుకు తీసుకువచ్చిన ద్విచక్రవాహనం అదుపుతప్పి జారిపడటంతో విద్యార్థికి చేతులు, కాళ్లు, పెదాలపై గాయాలయ్యాయి. వాలుదారి పక్కనే మెట్లు ఉండటంతో తృటిలో పెను ప్రమాదం తప్పిందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలోనూ ఇదే ప్రాంతంలో పలువురు జారిపడి గాయపడ్డారని తెలిపారు. పాఠశాల యాజమాన్యం వెంటనే వాలుదారిని సరిచేసి, మట్టి పేరుకుపోకుండా చర్యలు తీసుకుని విద్యార్థుల భద్రతకు శాశ్వత పరిష్కారం చూపాలని తల్లిదండ్రులు కోరుతున్నారు





## మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే విజయరమణ రావు

**పెద్దపల్లి , అక్టోబర్ 05:(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేసే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.సుల్తానాబాద్‌లోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం మహిళా సంఘాలకు రూ.6.94 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పెట్రోల్ బంకులు, ఇందిరమ్మ బస్సులు, మహిళా క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సుల్తానాబాద్ అభివృద్ధికి నిరంతరం



కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి.

### కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, అక్టోబర్ 05**(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )
గడ్డం వెంకటస్వామి (కాక) వంటి మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, కార్మికుల అభ్యున్నతికి వెంకటస్వామి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అట్టడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు.

## ఆకెనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార పంపిణీ



**పెద్దపల్లి, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
అంతర్గాం మండలం ఆకెనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహార లోప నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ సున్నం విజయ ఆధ్వర్యంలో చిన్నారుల ఎత్తు, బరువులు నమోదు చేసి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు.అనంతరం చిన్నారుల తల్లులకు కోడిగుడ్లు, బాలమృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని, అంగన్‌వాడీ ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజయ సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా శంకరమ్మ, చిన్నారుల తల్లులు, గర్భిణులు, బాలింతలు, కిషోర బాలబాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టేబుల్ టెన్నిస్ లో రాష్ట్ర స్థాయికి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం.





**హుస్నాబాద్ అక్టోబర్ 5 (తెలంగాణ వాణి ఆర్ సి)**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని పీ ఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థి దుద్దెడ శశాంక్ మెదక్ జిల్లా గుల్షన్ క్లబ్ లో నిర్వహించిన 70వ,ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలలో అత్యున్నత ప్రతిభను కనపరిచి కాంస్య పతకం సాధించి అక్టోబర్ 12 నుండి 14 తేదీలలో పెద్దపల్లి లో నిర్వహించు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు. ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగిశెట్టి మహేందర్, ఉపాధ్యాయులు, శశాంకునుఅభినందించారు.

## రేవంత్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలి: కేపీ వివేకానంద

రేవంత్ కుటుంబ సభ్యులు పుట్ట గొడుగుల్లా కంపెనీలు తెరచి ప్రభుత్వ సొమ్ము కొల్లగొడుతున్నారని.. రేవంత్‌ను సీఎం పదవి నుంచి బర్తరఫ్ అయినా చేయాలని, లేదంటే కాంగ్రెస్ హై కమాండ్ ఆయన్ను పదవి నుంచైనా తప్పించాలని బీఆర్ఎస్ఎల్పీ విప్ కేపీ వివేకానంద డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ లేవనెత్తిన అవినీతి ఆరోపణలపై రేవంత్‌రెడ్డి 24 గంటల్లో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## గోలివాడ పాఠశాలలో కిచెన్ గార్డెన్ ప్రారంభం

### పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో కిచెన్ గార్డెన్లు ఉపయోగకరం: డీఈఓ ఎం. శారద



**పెద్దపల్లి, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
అంతర్గాం మండలం గోలివాడ ఎంపీయూపీఎస్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. శారద కిచెన్ గార్డెన్‌ను ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జొన్నల రవీందర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు సర్పంచ్ చంద్రారెడ్డి రూ.30 వేల విలువైన పండ్ల మొక్కలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ పాఠశాలలో కూరగాయలు, పండ్ల మొక్కలు పెంచడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించడంతో పాటు ప్రకృతిపై అవగాహన పెంపొందుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంఓ పీఎం షేక్, ఎంఈఓ సంగీత, ఎంపీడీఓ తిరుపతి, ఎంపీఓ వేణు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల హామీలు అమలు చేయాలి

### బీజేపీ కిసాన్ మోర్చా సైకిల్ యాత్ర



**రాయికల్: అక్టోబర్ 05(తెలంగాణ వాణి):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయాలని నిజామాబాద్ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాట్కూరి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు.నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో చేపట్టిన సైకిల్ యాత్ర సోమవారం మహితాపూర్‌కు చేరుకుంది.గ్రామ శాఖ అధ్యక్షుడు సద్ది మహిపాల్‌రెడ్డి,జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు శివనీతి రమ్య ఆధ్వర్యంలో యాత్రకు స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ..రైతులకు రూ.2 లక్షల వరకు సంపూర్ణ రుణమాఫీ, ఎకరానికి ఏటా రూ.15 వేల రైతు భరోసా,కౌలు రైతులకు రైతు భరోసా,పంటలకు బోనస్, రైతు కూలీలకు ఏటా రూ.12 వేల సాయం అందించాలని కోరారు.ఫసల్ బీమా అమలు చేయడంతో పాటు ముత్యంపేట,సారంగాపూర్, బోధన్ చక్కెర కర్మాగారాలను పునరుద్ధరించాలని,రైతు బీమా వయోపరిమితిని 65ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీను,అమరేందర్,రాజు,హరీష్,లింగారెడ్డి,లక్ష్మీనారాయణ,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లేష్ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం



**జమ్మికుంట, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
జమ్మికుంట మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ కుటుంబాన్ని పోల్సాని వేణురావు పరామర్శించి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేసి, కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు.

ఆపదలో ఉన్న కుటుంబాలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని వేణురావు తెలిపారు. సహాయం అందించినందుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రేబెల్లి వెంకటేష్, రేబెల్లి రాము, బండారి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

### అధికారులతో పెద్దపల్లి సర్కిల్ ఎస్ఈ సమీక్ష





**పెద్దపల్లి, అక్టోబర్ 05(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
పెద్దపల్లి సర్కిల్ విద్యుత్ శాఖ సమీక్ష సమావేశాన్ని సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఎస్ఈ) ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. సమావేశంలో సర్కిల్ పరిధిలోని డీఈలు, ఏఓలు, ఏడీఈలు, ఏఈలు, ఏఏఈలు, ఏఏఓలు, జేఏఓలు, సబ్ ఇంజినీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలో విద్యుత్ సరఫరా పరిస్థితి, నిర్వహణ, వినియోగదారుల సమస్యల పరిష్కారం, శాఖాపరమైన పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, వినియోగదారుల సమస్యలకు సత్వర స్పందన అందించాలని ఎస్ఈ సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## విద్యుత్ వినియోగదారుల సదస్సును సద్వినియోగం చేసుకోవాలి



**భువనగిరి, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
ఈనెల 7న భువనగిరి కిసాన్‌నగర్‌లోని విద్యుత్ కార్యాలయంలో నిర్వహించే విద్యుత్ వినియోగదారుల సదస్సును సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ ఇంజినీర్ కందాల సురేష్‌కుమార్ కోరారు. కస్టమర్స్ గ్రీవెన్స్ రెడ్రెసల్ ఫోరం సభ్యుల సమక్షంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సదస్సు జరుగుతుందని తెలిపారు. విద్యుత్ సమస్యలు ఉన్న వినియోగదారులు ఆధార్ కార్డు, విద్యుత్ బిల్లుల రశీదులతో హాజరై సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

## మృతుని కుటుంబానికి అండగా శ్రీకృష్ణ యూత్



**ధర్మారం, అక్టోబర్ 05 (తెలంగాణ వాణి )**
ధర్మారం మండల కేంద్రానికి చెందిన నూనె హరీష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శ్రీకృష్ణ యూత్ సభ్యులు సోమవారం మృతుని ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో 70 వేల రూపాయలను హరీష్ కుటుంబ సభ్యులకు అందించి అండగా నిలిచారు. దానితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల ప్రతీప్ రెడ్డి రూ"5000, ప్రవీణ్ యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ దాగేటి ఉదయ్ యాదవ్ రూ"5000, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈదుల శ్రీనివాస్ యాదవ్ 25 కేజీల బియ్యాన్ని అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. వీరికి మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల తిరుపతి, అడ్వకేట్ నూనె సత్యనారాయణ, నూనె శ్రీనివాస్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## లచెరుకు రవాణా బకాయిలు ఇప్పించాలని మంత్రికి వినతి



**మల్లాపూర్, అక్టోబర్ 5 (తెలంగాణ వాణి):**
ముత్యంపేట చక్కెర కర్మాగారం పరిధిలోని చెరుకు రైతులకు కామారెడ్డి గాయత్రి షుగర్స్‌కు చెరుకు తరలించిన రవాణా అదనపు బకాయిలను ఇప్పించాలని కోరుతూ సోమవారం రాష్ట్ర పీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆధ్వర్యంలో రైతులు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు.

రైతుల రవాణా బకాయిల చెల్లింపుపై సంబంధిత అధికారులు, కర్మాగారం యాజమాన్యంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యనారాయణరెడ్డి తెలిపారు. వీరితోపాటు చెరుకు రైతు నాయకులు బద్దం సోమిరెడ్డి, సుంకేట జీవన్ రెడ్డి, ఇట్టెడి నారాయణరెడ్డి, క్యాతం లింగారెడ్డి, ఏలేటి రాజారెడ్డి, పడాల రంగారెడ్డి, చంద్రయ్య, మహబూబ్ ఉన్నారు.

## 'వారణాసి' చిత్రంలో హాలీవుడ్ బ్యూటీ..

### కీలక పాత్రపై ఇండస్ట్రీలో హాట్ టాపిక్!



దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ చిత్రం 'వారణాసి'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ మూవీలో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా కనిపించనున్నారు. తాజాగా ఈ చిత్రంలో బ్రిటీష్ నటి డైసీ జెస్సికా ఎడ్గర్ జోన్స్ కీలక పాత్రలో నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాలో మహేష్ బాబు సరసన ఈ హాలీవుడ్ బ్యూటీ కనిపించనుందని, వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని సోషల్ మీడియా లో వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. గతంలో రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్' చిత్రంలో ఎన్టీఆర్ సరసన జెన్నీ పాత్ర కోసం ఈ అమ్మడిని అనుకున్నప్పటికీ డేట్స్ సర్దుబాటు కాక తప్పుకున్న విషయం తెలిసిందే. ఒకవేళ ఈ వార్త నిజమైతే, రాజమౌళి దర్శకత్వంలో నటించే అవకాశం డైసీకి మరోసారి దక్కినట్టే అవుతుంది.

## ప్రభాస్ బర్త్‌డేకు మూడు సినిమాల నుంచి సర్‌ప్రైజ్‌లు..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులకు అక్టోబర్ 23 ఎంతో ప్రత్యేకమైన రోజు. తమ అభిమాన హీరో పుట్టినరోజు సందర్భంగా ప్రతిసారి ఏదో ఒక ప్రత్యేకమైన కానుక కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఈసారి ప్రభాస్ చేతిలో వరుసగా భారీ ప్రాజెక్టులు ఉండటంతో.. బర్త్‌డే సందర్భంగా మరిన్ని సర్‌ప్రైజ్‌లు వచ్చే అవకాశం ఉందనే ప్రచారం మొదలైంది. ప్రస్తుతం ప్రభాస్ 'ఫౌజీ', 'స్పిరిట్', 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ వంటి ప్రతిష్టాత్మక చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ మూడు సినిమాలపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. దీంతో అక్టోబర్ 23న ప్రభాస్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ ప్రాజెక్టులకు సంబంధించి కీలక అప్‌డేట్స్ ఇచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారనే వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

ప్రభాస్ అభిమానులు ప్రస్తుతం ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో 'ఫౌజీ' ఒకటి. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రభాస్ విభిన్నమైన పాత్రలో కనిపించనున్నట్లు ఇప్పటికే టాక్ ఉంది. ఇప్పటివరకు సినిమాకు సంబంధించిన వివరాలను మేకర్స్ చాలా పరిమితంగానే వెల్లడించారు. అయితే ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా 'ఫౌజీ' నుంచి ప్రత్యేక అప్‌డేట్ వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ప్రభాస్ కొత్త లుక్‌ను విడుదల చేయడంతో పాటు, సినిమా నేపథ్యాన్ని పరిచయం చేసేలా ప్రత్యేక వీడియో లేదా టీజర్‌ను తీసుకొచ్చే అవకాశం ఉందని సోషల్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాలేదు.

ప్రభాస్ అభిమానుల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న మరో చిత్రం 'స్పిరిట్'. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ పోలీస్ అధికారిగా కనిపించనున్నారనే విషయం ఇప్పటికే భారీ హైప్‌ను తీసుకొచ్చింది. ప్రభాస్‌ను పోలీస్ గెటప్‌లో తెరపై ఎలా చూపించబోతున్నారు? ఆయన పాత్ర స్వభావం ఎలా ఉంటుంది? అనే విషయాలపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రభాస్ పుట్టినరోజున 'స్పిరిట్' నుంచి ప్రత్యేక టీజర్ లేదా గ్లింప్స్ విడుదల చేసే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడీ' పాన్ ఇండియా స్థాయిలో భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. దీంతో ఈ చిత్రానికి కొనసాగింపుగా తెరకెక్కనున్న 'కల్కి 2'పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి.'కల్కి 2'కు సంబంధించి ప్రభాస్ పుట్టినరోజున ఏదైనా ప్రత్యేక ప్రకటన వస్తుందా? అనే ఆసక్తి అభిమానుల్లో కనిపిస్తోంది. ప్రభాస్ ప్రస్తుతం నటిస్తున్న మూడు భారీ చిత్రాలపై అంచనాలు ఉండటంతో.. అక్టోబర్ 23న వరుసగా అప్‌డేట్స్ వస్తే అభిమానులకు పండగే అని చెప్పొచ్చు. 'ఫౌజీ' నుంచి కొత్త లుక్ లేదా టీజర్, 'స్పిరిట్' నుంచి ప్రభాస్ పోలీస్ పాత్రకు సంబంధించిన గ్లింప్స్, 'కల్కి 2' నుంచి ప్రత్యేక ప్రకటన వస్తుందనే ప్రచారం ప్రస్తుతం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది.

## జీవితంలో వేడుకలు జరుపుకోవడం చాలా ముఖ్యం..

### రష్మిక ఆసక్తికర కామెంట్స్




విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పాన్-ఇండియా చిత్రం 'రణబాలి' అక్టోబర్ 16న గ్రాండ్‌గా థియేటర్స్‌లోకి రాబోతోంది. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై టాలీవుడ్‌లో ఇప్పటికే విపరీతమైన అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం సినిమా ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉన్న రష్మిక.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన భర్త విజయ్ దేవరకొండ గురించి మాట్లాడుతూ ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. విజయ్ ఏ పండుగను, వేడుకను అంతగా సెలబ్రేట్ చేసుకోవడానికి ఇష్టపడడని రష్మిక తెలిపారు. కానీ తాను మాత్రం ప్రతి పుట్టినరోజును, ప్రతి చిన్న వేడుకను ఎంతో ఆనందంగా జరుపుకోవాలని కోరుకునే మనస్తత్వమని చెప్పారు. మనుషుల వయసు రోజురోజుకూ పెరిగిపోతుందని, ఈ లోకంలో మనకు ఇంకా ఎంత కాలం ఆయువు ఉందో ఎవరికీ తెలియదని ఆమె అన్నారు. అందుకే ప్రతి క్షణాన్ని, ప్రతి వేడుకను సంతోషంగా ఆస్వాదించడం చాలా ముఖ్యమని తాను నమ్ముతానని, అయితే విజయ్‌కి మాత్రం ఇలాంటి వాటిపై పెద్దగా ఆసక్తి ఉండదని ఆమె నవ్వుతూ చెప్పారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## కాంగ్రెస్ పార్టీకి సీనియర్ కార్యకర్తలు దూరం అవుతున్నారా?

ఎంపీల, ను ప్రసన్నం చేసుకొని కాంగ్రెస్ కండువా భుజాన వేసుకొని ఇప్పుడు పదవులను అనుభవిస్తున్నారు. పార్టీ కొరకు నిరంతరం శ్రమించి, పార్టీ విజయానికి కృషిచేసిన గ్రామీణ, పట్టణ స్థాయిలోని కార్యకర్తలు ఎదగకుండా వారి ఉనికిని సమాప్తం చేస్తూ కొత్త నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, నియోజకవర్గం స్థాయిలో పనిచేసిన కాంగ్రెస్ సీనియర్లను, నిర్లక్ష్యం చేస్తూ సీనియర్లను మనస్థాపానికి గురి చేస్తున్నారు. సీనియర్లు పార్టీ వీడేందుకు పరోక్షకంగా కారకులవుతున్నారు. పార్టీని భుజాన మోసిన సీనియర్ నాయకులు, పూటకో పార్టీలో ఉండే నేతల కారణంగా, అధిష్టానం లోని ప్రముఖులు సైతం తమరిని గుర్తించని స్థితికి దిగజారిపోయి, చివరకు కాంగ్రెస్ పార్టీకి దూరమవుతున్న సందర్భాలు అనేకంగా కనిపిస్తున్నాయి. ఈ అవకాశవాదుల తంతు ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ పార్టీ కి క్యాడర్, సీనియర్ నాయకులు, సలాం కొట్టే ప్రమాదం లేకపోలేదు. దీనికి కారణం అవసరం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు సీనియర్లను తొక్కి పెడుతున్నారని, పార్టీ గెలుపు కొరకు శ్రమించిన సీనియర్ల హృదయాలను కండవాలు మార్చే నేతలు గాయపరుస్తున్నారు. అవసరం కోసం, అవకాశం కోసం వచ్చిన వారు, అవకాశవాదులు, పన్నుతున్న రాజకీయ పన్నాగంలో సీనియర్లు సమిధలవుతున్నారు. వీరి ఆగడాలను భరించలేక, రాష్ట్రవ్యాప్తంగా చాలామంది పార్టీ అభిమానులు, కార్యకర్తలు స్తబ్దతగా ఉంటూ, కాంగ్రెస్ పార్టీ కి, కొందరి కారణంగా దూరం కావలసిన దుస్థితి వచ్చిందని అనేకమంది కార్యకర్తలు సైతం చెబుతున్నారు. ఈ వార్తా కథనం రాస్తున్న తాను సైతం 1993 నుండి ఎన్ఎస్ యుఐ ద్వారా ప్రస్తుత టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేరి కామారెడ్డి డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ వరకు ఎన్ఎస్ యుఐ లో పనిచేయడం జరిగింది. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పనిచేసి, 2009,10 ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనార్ధన్ గౌడ్ ను గెలిపించుకోవడంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి దళిత వాడ ప్రతి ముస్లిం కమ్యూనిటీ ప్రాంతాలలో విపరీతమైన ప్రచారం చేసి, గ్రామ గ్రామాన ప్రజలకు అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైయస్సార్ చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరిస్తూ, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కొరకు ముఖ్య భూమిక పోషించినను. 2014లో సర్పంచ్ స్థానానికి పోటీ చేసి, అప్పట్లో, ఎల్లారెడ్డిలో కమ్యూనల్ గొడవలు జరిగిన కారణంగా బిజెపి అభ్యర్థి గెలిచి తాను ఓడిపోవడం జరిగింది. 2016లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మనుషులు, ఒక డీఎస్పీ ద్వారా తనపై తప్పుడు కేసులు బనాయించి, రౌడీ షీట్ కూడా ఓపెన్ చేయించారన్నారు. అప్పట్లో ఈ విషయాన్ని, ప్రస్తుత ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ ఎల్లారెడ్డి డిఎస్పీకి ఫోన్లో మాట్లాడి తమ ప్రభుత్వం అధికారంలో వచ్చిన రోజు అన్నిటికి సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను వేధించవద్దని హెచ్చరించారని, అయినప్పటికీ సదరు డిఎస్పి స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తప్పుడు కేసులు, రౌడీషీట్ ఓపెన్ చేసి తనను తీవ్ర వేధింపులకు గురి చేసిన కాంగ్రెస్ పార్టీని వీడలేదన్నారు. తన లాంటివారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది గత ప్రభుత్వ వేధింపులను భరిస్తూ, పార్టీ జెండాను పట్టుకొని ముందుకు సాగామే తప్ప, ఏనాడు పార్టీకి దూరం కాలేదని అవకాశాల కోసం ఆరాటపడి పార్టీ మారలేదన్నారు.

కానీ నేడు కండవాలు మార్చి, పార్టీలు మార్చిన కొందరు ధన బలంతో కాంగ్రెస్ పార్టీని వారి ఇంటి పార్టీల భావిస్తూ, పదవులు వారి స్వార్జితంగా సాధించుకున్నట్లు ప్రవర్తిస్తూ, సీనియర్లను చిన్న చూపు చూస్తూ, అణచివేత ధోరణి అవలంబిస్తూన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్లను, తీవ్ర మనస్థాపానికి గురి చేస్తున్నారని, ఇలాంటి అవమానాలకు, గురవుతున్న, వేలాదిమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు కొందరి కారణంగా, సీనియర్ల పట్ల దుష్ప్రవర్తన కారణంగా, 30 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీ జెండాను మోసిన సైనికులు, పార్టీకి దూరమయ్యే పరిస్థితి నెలకొని ఉంది. ఇది ఇలాగే కొనసాగితే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెను ప్రమాదాన్ని ఎదుర్కొని, ఓటు బ్యాంకు నష్టాన్ని చవి చూడవలసి వస్తుందని సీనియర్ నాయకులు వారి అనుభవంతో జోష్యం చెబుతున్నారు. మార్పు రావాలి కాంగ్రెస్ కావాలి అంటూ జెండాలు మోసీ, కాళ్లకు గజ్జలు కట్టి, పాటలు పాడిన, చురకత్తు లాంటి కార్యకర్తలు పార్టీకి దూరమైతే రానున్న పరిస్థితులు ఎలా ఉంటాయో? అధిష్టానం ఇప్పటికైనా దృష్టి కేంద్రీకరించాలని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com